News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :283 | ఖమ్మం | బుధవారం, నవంబర్ 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అంతర్జాతీయ ప్రమాణాలతో బాపూ ఘాట్ అభివృద్ధి

- దానికి అవసరమైన 222 ఎకరాల రక్షణశాఖ భూములు బదిలీ చేయండి
- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- మామునూరు విమానాశ్రయ పనులకు అనుమతివ్వాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి వినతి




దిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడులను మంగళవారం కలిసి కీలక ప్రాజెక్టుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా రక్షణమంత్రిని కలిసిన సీఎం.. హైదరాబాద్‌లో ఈసీ, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూఘాట్ అభివృద్ధికి రక్షణశాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మాగాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటుచేసిన బాపూ ఘాట్‌ను ప్రపంచస్థాయిలో గాంధీతత్వాన్ని చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున.. కేంద్రం ఇందుకు సహకరించాలని వినతిపత్రం సమర్పించారు. బాపూఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే విజ్ఞానకేంద్రం, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోదస్థలాలు, శాంతి విగ్రహం, మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి జ్ఞాపికను

వివరాలు 2లో..



# తెలంగాణలో కులగణన చరిత్రాత్మకం



## మేం ఎక్కడ అధికారంలోకి వచ్చినా చేస్తం

- 90% మందికి రాజ్యాంగ ఫలాలు అందట్లేదు
- జనాభా ప్రాతిపదిన రిజర్వేషన్లు పెంచుతం
- నాలుగైదు శాతం మంది దేశాన్ని శాసిస్తుండ్రు
- ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగం చదవలేదు
- దేశాన్ని రాజ్యాంగానికి విరుద్ధంగా పాలిస్తుండ్రు
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

### జన గణనలోనూ కులాల లెక్కలు తీయాలి



## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం.... దిశ మారింది!



- తుఫాన్ ఫెంగల్ ఇలా దూసుకొచ్చేస్తోంది.. 29న తీరం దాటుతుంది.. ఆ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్
- బంగాళాఖాతంలో మరింత బలపడిన వాయుగుండం
- రాగల 24 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- దక్షిణ కోస్తాకు భారీ వర్ష సూచన

వివరాలు 2లో..

## గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు.. ఓడితే ట్యాంపరింగ్ జరిగినట్టా..?



ఇటీవల దేశంలో ఈవీఎంల పని తీరుపై పలువురు రాజకీయ నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, మాజీ సీఎం వైఎస్ జగన్ వంటి వారు ఈవీఎంలు

వివరాలు 2లో..



## అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం

### అధికారులకు కేటీఆర్ హెచ్చరిక

- కాంగ్రెస్ అక్రమాలు, అవినీతిని బయటపెడతామని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందన్న కేటీఆర్
- తెలంగాణలో 'ఆర్ఎస్' బ్రదర్స్ పాలన నడుస్తోందని ఎద్దేవా
- సిరిసిల్ల కలెక్టర్‌కు కేటీఆర్ హెచ్చరిక

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమాలు, అవినీతిని బయటపెడతామని, బీఆర్ఎస్ పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారో అన్నీ రాసుకుంటున్నామని... అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని అధికారులను హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని

వివరాలు 2లో..

## విజయ్‌పాల్.. ఓ అరాచక శక్తి

- సీఐడీలో అదనపు ఎస్పీగా పదవీ విరమణ చేశాక ఓఎస్డీ పోస్టు
- వైకాపా పెద్దల అండదండలతో కన్నూమిన్నూ కానరాకుండా పేట్రేగిపోయిన వైనం
- రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడంలో ప్రధాన పాత్ర
- ఆయన్ను విచారించడానికి సాహసించని ఇన్‌స్పెక్టర్, అదనపు ఎస్పీ
- చివరికి ఐఓగా ఐపీఎస్ అధికారిని నియమించాల్సిన పరిస్థితి
- ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టుకు.. అక్కడ ఖరీదైన న్యాయవాదులతో వాదనలు



ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, నరసాపురం పూర్వ ఎంపీ కె.రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి, అంతమొందించేందుకు ప్రయత్నించారన్న ఫిర్యాదుపై నమోదైన కేసులో అరెస్టయిన ఆర్.విజయ్‌పాల్ అరాచక శక్తిగా ముద్రపడ్డారు. సీఐడీలో అదనపు ఎస్పీగా పనిచేస్తూ పదవీవిరమణ చేసిన ఆయన 'అత్యంత పనిమంతుడు' అనే ఉద్దేశంతో నాటి వైకాపా ప్రభుత్వం సీఐడీలోనే ఓఎస్డీ పోస్టును కట్టబెట్టింది. దాన్ని అడ్డం పెట్టుకుని నాటి పోలీసు ఉన్నతాధికారులు, వైకాపా ప్రభుత్వ

వివరాలు 2లో..

## పిల్లలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగాన్ని తీసుకురావాలి



- ఏపీ సెక్రటేరియట్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- హాజరైన ముఖ్యమంత్రి, మంత్రులు
- రాజ్యాంగ రూపకర్తలను అందరం స్మరించుకోవాలన్న లోకేశ్

వివరాలు 2లో..


## నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వమే నిదర్శనం

- వాంకిడి పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థిని మృతి
- కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్
- ఎమ్మెల్యేల అరెస్ట్‌ను ఖండించిన కవిత



వివరాలు 2లో..

## రాజ్యాంగం భారతదేశ పవిత్ర గ్రంథం




:పేదల జీవన విధానం మెరుగు పర్చేందుకే రాజ్యాంగం రూపొందించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. 2015 నవంబర్ 26 నుంచి రాజ్యాంగ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్ రాజ్యంగ రూపకల్పనలో మార్గదర్శకులన్నారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని... వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు రాష్ట్రపతి. సమాజానికి రాజ్యాంగం మూలస్థంబం లాంటిదన్నారు.

వివరాలు 2లో..



## ఏపీలో మళ్లీ ఎన్నికలు..

### షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

- ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...
- ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
- మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
- అదే రోజున ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## ఇప్పటికే 61 పర్సెంట్ ఖతం.. ఇక మిగిలింది 39 శాతమే




పట్టణీకరణ వేగంగా జరుగుతున్న క్రమంలో పర్యావరణాన్ని, ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం (నవంబర్ 26) సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలో అర్బన్ లేక్ మేనేజ్మెంట్ అనే అంశంపై బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై కమిషనర్ రంగనాథ్ ప్రసంగించారు.

వివరాలు 2లో..

# ప్రధాని మోడీ రాజ్యాంగం చదవలే: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ రాజ్యాంగం చదవలేదని కాంగ్రెస్ అగ్రనేత, లోక సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. రాజ్యాంగంతోనే సామాజిక సాధికారత లభిస్తోందని.. అందుకే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవాలని రాజ్యాంగం చెప్పలేదని బీజేపీ నేతలపై విమర్శలు గుప్పించారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలో కుల గణన సర్వే ప్రారంభమైందని తెలిపారు.కుల గణనతోనే ప్రజల సామాజిక పరిస్థితులు తెలుస్తాయని.. అందుకే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ, కర్నాటకలో కుల గణన చేపట్టామని గుర్తు చేశారు. కుల గణన ద్వారా ఎవరికీ దక్కాల్సిన వాటా వారికి దక్కుతోందని రాహుల్ అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ రాజ్యాంగాన్ని రక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

**జన గణనలోనూ కులాల లెక్కలు తీయాలి**

న్యూఢిల్లీ: అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు.

కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం

- మొదటి పేజి తరువాయి

పార్టీ కార్యాలయంలో ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి సన్నాహక కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. చీకటిని చూస్తేనే ప్రజలకు వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన చూశారు... ఇప్పుడు రేవంత్ రెడ్డి చీకటి పాలన చూస్తున్నారన్నారు. 14 ఏళ్ల పాటు కొట్లాడి... పదవులు త్యాగం చేసి, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్నామన్నారు.

రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని చెబుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నా ఆరు గ్యారెంటీలలో ఒక్కదానినీ అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు.తెలంగాణలో 'ఆర్ఎస్' బ్రదర్స్ పాలన సాగుతోందని రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై ఆగ్రహం**

ఇక్కడి కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ నాయకులను పార్టీ మారాలని అడుగుతున్నాడట... ఇలాంటి సన్నాసిని కలెక్టర్‌గా తీసుకొచ్చారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్యకర్తలు ఎవ్వరూ భయపడవద్దని ధైర్యం చెప్పారు. రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు ఎవరూ మనల్ని ఏమీ చేయలేరని... అతి చేస్తున్న కలెక్టర్లు, అధికారులు రాసిపెట్టుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో చెల్లిస్తామన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో బాపూ ఘాట్ అభివృద్ధి

- మొదటి పేజి తరువాయి

బహూకరిస్తున్న సీఎం రేవంత్, చిత్రంలో అనిల్‌కుమార్, రఘువీర్‌రెడ్డి, భట్టి, ఉత్తమ్, చామల, కావ్య

**విమానాశ్రయాల అనుమతులు వేగంగా ఇవ్వండి**

తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణంపై కేంద్రం దృష్టి సారించి వేగంగా అనుమతులివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడిని కోరారు. వరంగల్‌లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన నిరభ్యంతర పత్రాన్ని(ఎన్‌వోసీ) రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి పొందిందన్నారు. 253 ఎకరాల భూసేకరణకు అవసరమైన రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థ(ఏఏఐ)కి అందజేసిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాద్రి జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని మంత్రికి రేవంత్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ-ఫీజిబిలిటీ సర్వేలో తేలినందున.. దానికి ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని.. అక్కడ విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమని చెప్పినందున ఆ భూమి సేకరించి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రామ్మోహన్‌నాయుడికి రేవంత్ వివరించారు. కేంద్ర మంత్రులను కలిసిన కార్యక్రమాల్లో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, ఆర్.రఘురాంరెడ్డి, కడియం కావ్య పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అనంతరం కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడారు. మామునూరు విమానాశ్రయం భూసేకరణ పూర్తయిన తర్వాత దాని నిర్మాణం కోసం ఎయిర్‌పోర్టు అథారిటీ తరఫున వేగంగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కొత్తగూడెం, పెద్దపల్లిల్లో రాష్ట్రప్రభుత్వం చూపిన స్థలాలపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తామన్నారు.

ప్రియాంకాగాంధీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న భట్టి విక్రమార్క పక్కన రేవంత్‌రెడ్డి

**మల్లికార్జునఖర్గే, ప్రియాంకా గాంధీలతో భేటీ**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత ప్రియాంకాగాంధీలతో వేర్వేరుగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన వ్యవహారాలు, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుతీరు గురించి ఖర్గేకు వివరించినట్లు సమాచారం. ప్రియాంకాగాంధీ ఇటీవల వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిచినందున ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# విజయ్‌పాల్.. ఓ అరాచక శక్తి

- మొదటి పేజి తరువాయి

పెద్దల అండదండలతో ఆయన కన్నూమిన్ను కానరాకుండా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తేవారిని, ఆ పార్టీ రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు కీలక కేసుల బాధ్యతలన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా విజయ్‌పాల్‌కే అప్పగించేవారు. దీంతో వారి మెప్పు కోసం ఆయన ఇంకా పేట్రేగిపోయారు. చివరికి అది ఏకంగా ఓ ఎంపీనే రాత్రంతా కస్టడీలో నిర్బంధించి లాఠీలు, రబ్బరు బెల్టులతో కొడుతూ చిత్రహింసలకు గురిచేసేంత తీవ్రస్థాయికి చేరిందన్న ఫిర్యాదులున్నాయి.

**సునీల్‌కుమార్‌కు కళ్లు, చెవుల్లా ఉంటూ.. అరాచకాలు**

నాటి సీఐడీ విభాగాధిపతి పీవీ సునీల్‌కుమార్‌కు కళ్లు, చెవులు సహా అన్నీ తానై ఉంటూ అక్కడ ఓ సూపర్‌పవర్‌లా విజయ్‌పాల్ వ్యవహరించారన్న విమర్శలున్నాయి. ఉద్యోగంలో, ఓఎస్డీగా వైదొలిగిన తర్వాత కూడా ఆయన అదే వైఖరి కొనసాగించారు. రఘురామకృష్ణరాజు కేసులో దర్యాప్తు అధికారి (ఐఓ)గా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్.. విజయ్‌పాల్‌ను కనీసం విచారణకు పిలిపించేందుకూ సాహసించలేదు. తర్వాత ఐఓగా బాధ్యతలు తీసుకున్న అదనపు ఎస్పీ... విజయ్‌పాల్‌కు నోటీసులిచ్చి విచారణకు పిలిపించినా ఆయన నుంచి వాస్తవాలు రాబట్టలేకపోయారు. దీంతో చివరకు ప్రకాశం జిల్లా ఎస్పీగా ఉన్న ఐపీఎస్ అధికారి ఏఆర్ దామోదర్‌ను ఐఓగా నియమించాల్సి వచ్చింది. ఈ కేసులో విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టేస్తే దాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అత్యంత ఖరీదైన ఇద్దరు న్యాయవాదుల్ని పెట్టుకుని మరీ తన తరఫున వాదనలు వినిపించారు. పదవీవిరమణ చేసిన ఓ పోలీసు అధికారి.. అంత ఖరీదైన న్యాయవాదుల్ని నియమించుకోవడం సాధ్యమేనా? వీటిని బట్టే విజయ్‌పాల్‌ను వెనక నుంచి నడిపించిన, నడిపిస్తున్న శక్తులు ఎంత పెద్దవో అర్థం చేసుకోవచ్చు.

**దురుసుతనానికి మారుపేరు**

విజయ్‌పాల్ ఎంత దురుసుగా ప్రవర్తించేవారో అప్పట్లో సీఐడీలో పనిచేసిన అధికారులు ఇప్పటికీ కథలు కథలుగా చెబుతారు. ఆయన్ను ఎవరైనా కలవాలంటే మూడు, నాలుగు అంచెల్లో అనుమతి పొందాల్సిందే. "ఎవడ్రా నువ్వు.. ఎవడ్ని అడిగి లోపలికి వచ్చావు? మీడియా అయితే.. నీకెందుకురా చెప్పాలి?" అంటూ తీవ్ర పరుష పదజాలంతో మీడియా ప్రతినిధులపై విజయ్‌పాల్ విరుచుకుపడిన సందర్భాలూ ఉన్నాయి. అక్రమ కేసుల్లో అరెస్టు చేసి.. వారిని న్యాయస్థానంలో పెట్టేటప్పుడు మీడియా ప్రతినిధులు కవరేజికి వెళ్తే.. "మీరెవర్రా ఇక్కడికి రావడానికి? ఇక్కడ మీకేం పని?" అంటూ అత్యంత దురుసుగా మాట్లాడేవారు.

**డొంకతిరుగుడు సమాధానాలు**

రఘురామకృష్ణరాజు ఫిర్యాదుపై నమోదైన హత్యాయత్నం కేసులో ఇప్పటివరకూ మూడుసార్లు విచారణకు హాజరైన విజయ్‌పాల్.. విచారణకు ఏ మాత్రం సహకరించలేదు. ఏ ప్రశ్నలు అడిగినా "తెలియదు.. గుర్తులేదు... మరిచిపోయా" అంటూ డొంకతిరుగుడు సమాధానాలే ఇచ్చారు. కొన్ని ఆధారాలు చూపించి ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పకుండా మౌనం వహించారు. దీంతో చివరికి పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.

# ఇప్పటికే 61 పర్సెంట్ ఖతం.. ఇక మిగిలింది 39 శాతమే

- మొదటి పేజి తరువాయి

భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని, మెరుగైన జీవనాన్ని అందించడానికే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ ఆస్తులు కాపాడడం, చెరువుల పరిరక్షణ, ప్రజావసరాల కోసం కేటాయించిన పార్కులను, రహదారులు కబ్జాలకు గురికాకుండా కాపాడడమే హైడ్రా ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో 61 శాతం చెరువులు ఇప్పటికే కనుమరుగయ్యాయని.. ఇంకా మిగిలిన 39 శాతం చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. నగరంలో చెరువులు ఎన్ని ఉన్నాయి, చెరువుల విస్తీర్ణం ఎంత అనే దానితో పాటు చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను నిర్ధారించే పనిని హైడ్రా చేపట్టిందని తెలిపారు. గొలుసు కట్టు చెరువుల వ్యవస్థ దెబ్బ తినడం వల్లే నగరంలో 2 సెంటీ మీటర్ల వర్షం పడినా రహదారులు నీట మునుగుతున్నాయని పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం.... దిశ మారింది!

బంగాళాఖాతంలోని వాయుగుండం తుఫాన్ గా మారుతుంది. 2024, నవంబర్ 27వ తేదీ సాయంత్రం అంటే.. బుధవారం సాయంత్రం 5 గంటలకు వాయుగుండం.. తుఫాన్ గా మారుతుంది. ప్రస్తుతం శ్రీలంక తీరం దగ్గరలో ఉన్న తుఫాన్ ఫెంగల్.. అత్యంత వేగంగా.. భారతదేశం వైపు దూసుకొస్తుంది. ఈ తుఫాన్ తమిళనాడు రాష్ట్రంలో.. నవంబర్ 29వ తేదీన తీరం దాటనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే.. తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేయగా.. ఏపీకి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ.నవంబర్ 26వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి.. తుఫాన్ ఫెంగల్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతుంది. నాగపట్నంకు 590 కిలోమీటర్ల దూరంలో.. పుదుచ్చేరికి 700 కిలోమీటర్ల దూరంలో.. చెన్నై సిటీకి 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా ఉన్న ఇది.. 27వ తేదీ సాయంత్రానికి తుఫాన్ గా మారుతుంది. చెన్నై సిటీకి ఈ తుఫాన్ 800 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో.. మధ్యలో దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటికి అయితే ఇది తమిళనాడు వైపు వస్తున్నట్లు ప్రకటించిన అధికారులు.. హై అలర్ట్ జారీ చేశారు.తుఫాన్ ఫెంగల్ ప్రభావంతో నవంబర్ 30వ తేదీ వరకు తమిళనాడులో భారీ వర్షాలు పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా జిల్లాలు అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. కొన్ని చోట్ల తేలికపాటి వానలు పడనున్నాయి. రైతులు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. కోతలు ఉంటే వెంటనే పనులు చేసుకోవాలని.. కల్లాల్లోని పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచిస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. నవంబర్ 29వ తేదీ వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని మత్స్యకారులు.. సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. తీరం వెంట 50 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. తుఫాన్ ఫెంగల్ ప్రభావం తెలంగాణపై ఉండదని.. అక్కడక్కడ.. కొన్ని చోట్ల మోస్తరు వానలు పడే సూచనలు మాత్రమే ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు.. ఓడితే ట్యాంపరింగ్ జరిగినట్టా..?

- మొదటి పేజి తరువాయి

ట్యాంపరింగ్ జరుగుతున్నాయని బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత్‌లో ఎన్నికల నిర్వహణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఎన్నికల్లో గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు.. ఓడిపోతే ట్యాంపరింగ్ జరిగినట్టా..? అని ఈ సందర్భంగా పిటిషనర్ ను దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. రాజకీయ నాయకులు ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల పని తీరుపై ఆరోపణలు చేస్తారని ఈ పిటిషన్ ను డిస్మిస్ చేసింది. కాగా, ఎన్నికలను ఈవీఎంలకు బదులు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ సీఎం జగన్ వంటి రాజకీయ నేతలు కూడా ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని అనుమానం వ్యక్తం చేశారని.. నా గ్లోబల్ పీస్ సమ్మిట్ సందర్భంగా కూడా ఈవీఎం టెక్నాలజీని ట్యాంపరింగ్ చేయవచ్చని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెప్పారని కేఏ పాల్ కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. వీటిని పరిగణలోకి తీసుకుని ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా మళ్లీ బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని కోరారు. రాహుల్ గాంధీకేఏ పాల్ పిటిషన్‌పై 2024, నవంబర్ 26వ తేదీన జస్టిస్ విక్రమ్ నాథ్, పీబీ వరాలేతో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. కేఏ పాల్ వాదనలతో విభేదించిన బెంచ్.. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్, పీబీ వరాలేతో కూడిన బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. చంద్రబాబు, జగన్ ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారని అంటున్నారు.. గెలిచినప్పుడు వారు ఈవీఎంల పని తీరుపై ఎలాంటి ఆరోపణలు చేయడం లేదని.. అలాంటప్పుడు వారి వ్యాఖ్యలను ఎలా పరిగణలోకి తీసుకుంటున్నామని నిలదీసిన బెంచ్.. కేఏ పాల్ పిటిషన్ ను డిస్మిస్ చేసింది.

## పిల్లలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగాన్ని తీసుకురావాలి

భారత రాజ్యాంగాన్ని పిల్లలకు అర్థమయ్యేలా తీసుకురావాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ సూచించారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి విద్యార్థికి బాలల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. ఏపీ సెక్రటేరియట్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబా బుతో పాటు ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మా ట్లాడుతూ... 1949 నవంబర్ 26న ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. రాజ్యాంగ రూపక ర్తలను అందరం స్మరించుకోవాలని చెప్పారు. పిల్లలు, పెద్దలు అందరికీ అర్థమయ్యేలా రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. పిల్లలే భారత భవిష్యత్తు అని చెప్పారు.మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... సర్వసత్తాక గణ తంత్ర దేశంగా భారత్ ను ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమే అని అన్నారు. రాజ్యాం గాన్ని సరిగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.

## ఏపీలో మళ్లీ ఎన్నికలు..

మళ్లీ ఎన్నికల నగారా మోగింది. అయితే.. ఇవి అసెంబ్లీ ఎన్నికలో, లోక్ సభ ఎన్నికలో కాదు. ఏపీలో ఖాళీ అయిన 3 రాజ్యసభ స్థానాలకు జరగనున్న ఎన్నికలు. ఆంధ్రాలో మారిన రాజకీయ పరిణామాల మూలాన మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావు తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ ముగ్గురికీ రాజ్యసభ ఎంపీలుగా వైసీపీ అవకాశం ఇచ్చింది.ఏపీలో ఖాళీ అయిన 3 రాజ్యసభ స్థానాలకు జరగాల్సిన ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. డిసెంబర్ 20వ తేదీ ఏపీలో ఖాళీ అయిన 3 స్థానాలతో పాటు, ఒడిశా, హర్యానా, పశ్చిమ బెంగాల్ లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక జరగనుం ది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

## రాజ్యాంగం భారతదేశ పవిత్ర గ్రంథం

- మొదటి పేజి తరువాయి

రాజ్యాంగ నిర్మాణంలో బీఎన్ రావు కీలక భూమిక పోషించారని తెలిపారు రాజ్యాంగం అమలై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను రాష్ట్ర పతి ప్రారంభించారు. ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కృతం, మైథిలీ భాషలో ప్రతులను రిలీజ్ చేశారు రాష్ట్రపతి. దేశ వ్యాప్తంగా ఏడాదిపాటు రాజ్యాంగ దినోత్స వేడుకలు జరగనున్నాయి.

## నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వమే నిదర్శనం

నియంతృత్వ పోకడలకు తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వమే నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గిరిజన హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్ బయలుదేరారు. అయితే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. రాజ్యాంగ దినోత్సవం రోజునే రాజ్యాంగ హక్కులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**నీరుగారుస్తోందని విమర్శించారు.**

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను ఓదార్చడానికి వెళుతున్న తమ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు.



## న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స: డాక్టర్ జగదీష్

న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు లక్షలకు పైబడి ఖర్చయ్యే శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన 80 సంవత్సరాల జి, వెంకయ్య అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా తలనొప్పి, కళ్లు తిరగుడు, నడుస్తూ తుళ్లిపడటం, ఏ పని చేయకపోవడం, అప్పుడప్పుడు వాంతులు , నరాల బలహీనత, కంటి చూపు మందగించడం వంటి సమస్యలతో బాధపడుతూ నవంబర్ ఒకటిన మమత ఆసుపత్రికి వచ్చాడని ఆయన తెలిపారు. వెంకయ్యకు ఎం ఆర్ ఐ, సిటీ స్కాన్ ఇతర పరీక్షలు నిర్వహించి అతనికి బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ ట్యూమర్ కూడా మెదడు నుంచి వెన్నుపూసకు వచ్చే భాగంలో చిన్న మెదడు మేడకు మధ్యలో ఆ ట్యూమర్ ఏర్పడిందని డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ నెల 15న అతనికి శస్త్ర చికిత్స నిర్వహించామని ఈ శస్త్రచికిత్స కూడా ఎంతో క్లిష్టతరమైందని తెలిపారు. తల వెనక బాగం కండరాల మధ్య నుంచి ఈ శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. అటువంటి శస్త్ర చికిత్సను మమతలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం రోగి వెంకయ్య పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని డిశ్చార్జి చేయనున్నట్లు ఆయన తెలిపారు. న్యూరో విభాగంలో అన్ని రకాల వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు మమత ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మమత ఆసుపత్రి యజమాన్యం సహకారంతో అత్యాధునిక వైద్య సేవలు మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అసుపత్రి సూపరింటెండెంట్ రామస్వామి మాట్లాడుతూ మమత ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునీక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణ శస్త్ర చికిత్సలతో పాటు ల్యాప్రోస్కోపిక్, లేజర్ శస్త్ర చికిత్సలు కూడా మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



# మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు

# అరుదైన శస్త్ర చికిత్స

**తక్కువ ఖర్చుతో ఆధునీక వైద్యం**

**మమత వైద్య సంస్థల సెక్రటరీ జయశ్రీ, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్**







**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** మమత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు అరుదైన శస్త్రచికిత్సలతో పాటు, తక్కువ ఖర్చుతో అధునీక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు మమత వైద్య విద్యా సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తెలిపారు. మంగళవారం మమత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 26 సంవత్సరాల నుండి మమత ఆసుపత్రిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి కూడా ఎంతో మంది రోగులు వైద్యం కోసం మమత ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నో క్లిష్టతరమైన రోగాలకు కూడా మమత ఆసుపత్రిలో చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో వైద్య సేవలు పొంది చివరి దశలో మమత ఆసుపత్రిలో చేరిన వారికి కూడా వైద్య సేవలను అందించి వారి జబ్బును నయం చేసి క్షేమంగా ఇంటికి పంపించిన ఘనత మమత ఆసుపత్రిది అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునీక సౌకర్యాలతో అన్ని విభాగాలలో వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు తెలిపాడు. ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమత ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు, చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్ సారధ్యంలో మమత ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమతలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు..





# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..

- ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారత దేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని అన్నారు. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్,సీపీఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర,వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు...

## అనుమానిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపండి

- ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు



సి కె న్యూస్ ,పినపాక నియోజకవర్గ నవంబర్ 26,

అనుమానిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పినపాక మండలంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారని పక్క సమాచారంతో ప్రధాన రహదారిపై పలుచోట్ల విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం టీ కొత్తగూడెం జానంపేట, రావి గూడెం, చింతల బయ్యారం గ్రామంలో గోదావరి నావ నడిపే వారితో మాట్లాడి సమాచారం సేకరించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ గ్రామాల్లో, కాలనీ లలో ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. కొత్తవారు అద్దెకు వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలున్నా తమదృష్టికి తీసుకరావాలని లేదా 100కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్ లకు, వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ తాసిల్దార్ ను సన్మానించిన పాస్టర్



బూర్గంపహాడ్: నవంబర్, 26 మంగళవారం

సి కె న్యూస్ బూర్గంపహాడ్, నవంబర్ 26,యునైటెడ్ బూర్గంపహడ్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో మండల ఫాస్టర్స్ తహశీల్దార్ ముజాహిద్దీన్ ని ఘనంగా సన్మానించారు. పాస్టర్స్ తమ సమస్యలు గురించి మండలంలో బరియల్ గ్రౌండ్ కమ్యునిటి హాల్ కొరకు విన్నవించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ఫాస్టర్స్ క్రైస్తవుల సమస్యలకు తన పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తానని ప్రభుత్వం నుండి ఎవైనా నిధులు వచ్చిన మీకు అవి అందేటట్లుగా సహకరిస్తానని తెలియజేసినారు. ఫాస్టర్స్ లో అధ్యక్షులు సి హెచ్ జాక్సన్ మాట్లాడుతూ మన మండలంలో ఉన్న క్రైస్తవుల సమస్యలకు పరిష్కారం చేస్తాను అన్నందుకు తహశీల్దార్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు కే. జాన్ రాజ్ సెక్రటరీ కె మహేష్ ట్రెజరర్ ఎం. కళ్యాణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ పి.జాన్ మార్క్ జి. బాబురావు ఎం.ఆడమయ్య, జి. రాఘవులు పి తి మూర్తి పాల్గొన్నారు.

## సింగరేణి సోలార్ విద్యుత్ సద్వినియోగాని కి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థ.

- సోలార్ విద్యుత్తును నిలువ ఉంచడమే లక్ష్యం
- పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ ప్లాంట్.
- దీని ద్వారా ఏడాదికి రూ.1.6 కోట్ల విలువైన సోలార్ సద్వినియోగం.
- ప్రయోగాత్మకంగా మందమర్రి సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు.
- ప్రయోగం సఫలమైతే మరో 2 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ఏర్పాటు.. తద్వారా మొత్తం రూ.4.8 కోట్ల లబ్ధి.
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 25,సోలార్ విద్యుత్ సద్వినియోగం, పొదుపు చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ మరో వినూత్న ఆవిష్కరణ కు శ్రీకారం చుట్టింది. మందమర్రి సోలార్ ప్లాంట్ లో పగటిపూట ఉత్పత్తి జరిగి, వినియోగం తర్వాత ఇంకా మిగిలిన సోలార్ విద్యుత్ ను వృథాగా పోనీయకుండా బ్యాటరీ లో నిలువ చేసే "బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ను" పైలెట్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు చేస్తోంది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ఈ వినూత్న పద్ధతికి సంబంధించిన వివరాలను ఒక ప్రకటనలో తెలియజేశారు. మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ లో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న ఒక మెగా వాట్ నిలువ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ పద్ధతి వల్ల నెలకు రూ. 13 లక్షల విలువైన(ఏడాదికి రూ.1.6 కోట్ల) సోలార్ విద్యుత్ వృథా కాకుండా సద్వినియోగం కానున్నదని తెలియజేశారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం అయితే మరో రెండు మెగా వాట్ల సామర్థ్యం గల సిస్టమ్ లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని, తద్వారా నెలకు దాదాపు 40 లక్షల రూపాయల (ఏడాదికి రూ.4.8 కోట్ల) విలువైన సోలార్ విద్యుత్ సద్వినియోగం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మందమర్రిలో సింగరేణి సంస్థ తన గనుల విద్యుత్ అవసరాల నిమిత్తం 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను 2021 లో ఏర్పాటు చేసుకుంది. సొంత అవసరాల కోసం ఏర్పాటు చేశారు కనుక దీనిని "ఇన్ హౌస్ క్యాప్టివ్ ప్లాంట్" గా పేర్కొనడం జరుగుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలో ఉన్న మొత్తం 11 భూ గర్భ గనులు, 4 ఓపెన్ కాస్ట్ గనులు, తదితర పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తూ వస్తున్నారు. ఈ ప్లాంట్ ద్వారా రోజుకు సగటున ఒక లక్ష 34 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా దీనిలో సుమారు ఒక లక్ష 14 వేల యూనిట్ల విద్యుత్ ను కంపెనీ వినియోగిస్తుంది. కానీ ఇంకా మిగిలి ఉన్న సుమారు 20 వేల యూనిట్ల విద్యుత్ ను మాత్రం వినియోగించ లేకపోతుంది. మధ్యాహ్నం వేళ కార్మికులకు భోజన విరామ సమయం ఉండడం, యంత్రాలు కూడా విశ్రాంతిలో ఉండటం వలన ఈ విద్యుత్ ను వాడలేకపోతున్నారు. ఫలితంగా ఈ విద్యుత్ స్థానిక సబ్ స్టేషన్ ద్వారా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) కు ఉచితంగా అందజేయాల్సి వస్తుంది. ఇన్ హౌస్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్ ద్వారా ఈ మిగులు విద్యుత్ రాష్ట్ర విద్యుత్ శాఖ లైన్లలో కలుస్తుంది. కనుక దీనికి డిస్కమ్ వారు ఎటువంటి ఛార్జీలు చెల్లించకుండా ఉచిత విద్యుత్తుగా పరిగణిస్తూ వాడుకుంటున్నారు.

ఈ విధంగా గ్రిడ్కు ఉచితంగా వెళ్లిపోతున్న 20 వేల యూనిట్ల సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేయాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ దీనిని నిలువ ఉంచుకొని, తిరిగి అవసరమైనప్పుడు వినియోగించుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బి. ఈ. ఎస్ .ఎస్.) ను ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో ఈ సిస్టం ఏర్పాటులో అనుభవం ఉన్న కంపెనీలను ఆహ్వానించారు. వీటిలో కాన్పూర్ కు చెందిన మెస్సర్స్ మార్స్ ఇండియా యాంటేనాస్ అండ్ ఆర్ ఎఫ్ సిస్టమ్స్ అనే ప్రైవేటు కంపెనీకి పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు పనిని అప్పగించారు. మరి కొద్ది రోజుల్లో ఈ సిస్టం ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఏర్పాటైతే మధ్యాహ్నం పూట వృథా అవుతున్న సోలార్ విద్యుత్ లో ఒక మెగావాట్ సామర్థ్యం గల విద్యుత్ ను బ్యాటరీ ఎనర్జీ సిస్టంలో నిలువ ఉంచి, రాత్రివేళ సింగరేణి అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ విధంగా నెలకు రూ. 1 3 లక్షల విలువైన సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. ఇది విజయవంతం అయితే మరో రెండు మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఒక మెగావాట్ (బి.ఈ.ఎస్.ఎస్.) కు దాదాపు 2.5 కోట్లు ఖర్చు అవుతుండగా.. మూడు మెగావాట్ల ప్లాంట్లకు అయ్యే వ్యయం దాదాపు రూ.7.5 కోట్లుగా అంచనా. సోలార్ విద్యుత్ సద్వినియోగం ద్వారా ఈ ఖర్చు రెండు సంవత్సరాల లోపే తీరినున్నది.

సొంత సోలార్ ప్లాంట్ తో నెలకు నాలుగు కోట్ల రూపాయలు ఆదా మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయక ముందు శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో గల 15 గనుల అవసరాలకు నెలకు 13 కోట్ల రూపాయల విలువైన విద్యుత్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ నుండి కొనుగోలు చేస్తుండేది. కాగా 2021 ఏప్రిల్ 17 తేదీన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన తరువాత నుండి నెలకు కేవలం 9 కోట్ల రూపాయల కరెంటు బిల్లులు మాత్రమే చెల్లిస్తుంది. అంటే సోలార్ ప్లాంట్ వల్ల నెలకు నాలుగు కోట్ల రూపాయల ఆదా చేకూరింది. ఇప్పుడు ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం విజయవంతం అయితే మరో రూ.4.8 కోట్ల ఆదా చేకూరనుంది. సోలార్ విద్యుత్ సద్వినియోగాని కి, పొదుపు కు సంస్థ ఛైర్మన్ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయి.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుటారి రాజు ఎన్నిక.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,ఫర్వాణ మీటింగ్ హాల్ గన్ ఫౌండ్రి హైదరాబాద్ లో ఆదివారం జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆర్లగూడెం దుమ్ముగూడెం మండలం లో క్రాఫ్ట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బుటారి రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్లు జి.హరిలాల్, కె.ముత్తమ్మ, బి. ప్రసాదరావు, కె.మాధవరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జె.సరళ, వి.సరియ, జెమహేష్, బి.రమేష్, డి.ఉమాదేవి జి.కిషన్, ఎస్.కృష్ణబాబు, బి.హనుమంతు, ఎండి.ఆసియా సుల్తానా వివిధ మండలాల బాధ్యులు బూటారి రాజు కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుటారి రాజు మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు, విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, మండల జిల్లా మరియు రాష్ట్ర కమిటీల మధ్య వారధిగా పనిచేస్తానని, బాల బాలికలు అందరికీ నాణ్యమైన సమానమైన విద్యను అందించేందుకు సంఘం చేసే కృషిలో పాలు పంచుకుంటానని, న్యాయమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దశగా అడుగులు వేస్తానని అన్నారు. తనను ఎన్నిక చేసిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రాంపూర్ లో సైబర్ క్రైమ్స్ అవగాహన సదస్సు



సి కె న్యూస్ నవంబర్ 26 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్

ధర్మసాగర్ పిఎస్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో గల చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ నందు విద్యార్థులతో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సైబర్ క్రైమ్స్ అవగాహన, మహిళా భద్రత, 100 డైల్ వాటి ప్రాధాన్యతను తెలియపరుస్తూ, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ పసిగట్టి వాళ్లను ఒక క్రమ పద్ధతిలో పెంచాలి. యువత కూడా చెడు మార్గంలో నడవకుండా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి మంచి ఉన్నతమైనటువంటి హోదాలో ఉండాలి అంతేతప్ప ఎటువంటి చెడు ను ఆస్వాదించకూడదు ఈ అవగాహన సదస్సు ప్రతి యువతకు విద్యార్థులకు ఉపయోగపడుతుంది , విద్యార్థులకు ఈ అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సలీం, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు రాజ్యాంగం చదవాలి.

- బీఎస్పీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,

ప్రతీ ఒక్కరు రాజ్యాంగాన్ని చదవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.స్థానిక కొత్తగూడెం క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన బహుజనుల కు మానవ హక్కులు నిరాకరించ బడి జంతువుల కంటే హీనంగా చూడబడుతూ అంటరానితనం అసమానత వేళ్ళూని ఉన్న సమయంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మార్పును కోరుతూ ఎన్నో హక్కులను సాధించడం వల్లనే ఈనాడు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లైన బహుజనులకు మాత్రమే కాకుండా అగ్ర కులాల లోని పేదలకు,మహిళలకు కూడా హక్కులు కల్పించ బడ్డాయని,ఉదాహరణకు విద్యా హక్కు,స్వేచ్ఛగా మాట్లాడే హక్కు,ఆస్తి హక్కు,ఓటు హక్కు,మతస్వేచ్ఛ వంటి ఎన్నో హక్కులు పొందుతున్నామని, 26 నవంబర్1949 భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఘనమైన రోజు అని ప్రతీ భారతీయ పౌరుడు గర్వంగా నేటి రోజును భారత రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించు కోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాజ్యాంగేతర శక్తులు రాజ్యాంగం మీద విమర్శలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని వారిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ వ్యక్తిపై ఉందని రాజ్యాంగాన్ని మన ప్రాణం కన్నా మిన్నగా కాపాడుకోవాలని,అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగాలని, రాజ్యాంగం తోనే సామాజిక సాధికారత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, జిల్లా కోశాధికారి పీక మల్లికార్జునరావు,కొత్తగూడెం,పినపాక అసెంబ్లీల అధ్యక్షులు నాగుల రవికుమార్,పినపాక అసెంబ్లీ అధ్యక్షుడు పడమటి సత్య వరప్రసాద్ పార్టీ శ్రేణులులి పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

- ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్



సి కే న్యూస్, హనుమకొండ, నవంబర్ 26,ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో సకల అసమానతలను రూపుమాపి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, హక్కులను కాపాడడం కోసం వ్రాసుకొని సమర్పించుకున్న రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో రాజ్యాంగ రచన కమిటీ ఛైర్మన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా పరాయి పాలనకు గురై, 2500 ఏండ్లుగా 6500 కులాలకు పైగా విభజించబడిన అసమానతల సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం తీసుకురావడం కోసం రచించిన గొప్ప రాజ్యాంగం నేడు దోపిడీ పాలకుల చేతిలో బంధీ అయి రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చారని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య రక్షణ కొరకు వ్రాసుకున్న రాజ్యాంగాన్ని ఇప్పటి వరకు 106 సార్లు సవరణ చేశారని, ఈ సవరణల వల్ల ప్రజల రక్షణ కన్నా ఎక్కువగా ప్రజలను, ప్రజా ఉద్యమకారులను శిక్షించే చట్టాలను తీసుకొచ్చి ప్రజలను మరింత అణచివేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ విలువలను రక్షించి ప్రజల సంక్షేమం, బలహీన వర్గాల, మహిళల, మైనార్టీల హక్కులను రక్షించాల్సిన పాలకులు ఆయా వర్గాల ప్రజలపై అమానుష దాడులు జరిగినా చలించకపోవడమే కాకుండా దేశంలో మణిపూర్ లాంటి కొన్ని ప్రాంతాల్లో రాజ్యమే ఘోరమైన దాడులకు పాల్పడడం సిగ్గు చేటని అన్నారు.

నానాటికీ క్షీణిస్తున్న రాజ్యాంగ విలువను కాపాడుకోవడానికి సామాజిక ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు విలువల సమాజాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించాలని, రాజ్యాంగ విలువలను కాపాడే పాలకులను ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యగ్గడి సుందర్ రామ్, జె జె స్వామి, వివిధ సంఘాల నాయకులు సింగారపు అరుణ, కరుణ, హరిబాబు, సారయ్య, మన్నె హరిబాబు, ప్రభాకర్, ఎలీషా, అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలలో పనిచేస్తున్న ఏఎన్ఎంల వేతనాలను విడుదల చేయాలి.

- సిఐటియు కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి.
- పిఓ డిడి లకు వినతి పత్రం అందించిన ఏఎన్ఎంలు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 26,** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐటిడిఏ పరిధిలో గల ఆశ్రమ గిరిజన పాఠశాలలలో ఏఎన్ఎం లుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఏఎన్ఎం 85 మంది సిబ్బందికి గత తొమ్మిది నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో బి రాహుల్ తోపాటు ఐటిడిఏ డిడి లకు వినతి పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ 2024 మార్చి నుండి ఏఎన్ఎం లకు వేతనాలు ఇవ్వనందున అనేక దఫాలుగా ఐటీడీఏ పీవో కి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇచ్చిన ఇంత వరకు వారి వేతనాలు విడుదల కాలేదని అన్నారు. ఒకవైపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేము అందరికీ నిధులు విడుదల చేస్తున్నామని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగవని చెబుతున్నప్పటికీ గత ఎనిమిది నెలల నుండి గిరిజన విద్యార్థులకు సేవలు అందిస్తున్న ఏఎన్ఎం లకు మాత్రం జీతాలు విడుదల చేయడం లేదని ఈ నేపథ్యంలో వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు అక్కడే మఖం ఉంటూ డ్యూటీలో 24 గంటలు విద్యార్థులకు వైద్య సౌకర్యాలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఇంత సేవలందిస్తున్నప్పటికీ ఏఎన్ఎం లకు ఇంతవరకు వారి వేతనాలు విడుదల చేయకపోవడం చాలా దుర దృష్టక మనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే వారి సమస్యలు పరిష్కరించే విధంగా మరియు వారి వేతనాలు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు, నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు వారి బాధలు అర్థం చేసుకొని తక్షణమే జీతాలను వారికి రావలసిన ఇతర సౌకర్యాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఎన్ఎం ల సమస్యల పరిష్కారం కొరకు ఒక కమిటీని సైతం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు 10 మందితో ఏర్పడ్డ ఈ కమిటీ సభ్యులుగా బి పద్మ, వి కౌసల్య ,ఏ సరిత , యు లక్ష్మి, వై సుధారాణి, జి కుమారి, బి శ్రావణి, ఎం స్వరూప ,టి శ్రావణి ,ఏ నాగమణి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎల్చిరెడ్డిపల్లి అంబేద్కర్ యూత్ కమిటీ



**సి.కె న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 26,** రాజ్యాంగం ఆమోదం పొంది 75 పూర్తయిన సందర్భంగా నేడు పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ యస్ సి కాలనీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎల్చిరెడ్డిపల్లి అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలోని కమిటీ అధ్యక్షులు సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం సభ ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హరి మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని చక్కటి రాజ్యాంగాన్ని అందించారని చెప్పారు.కుల మత భేదాలు లేకుండా రాజ్యాంగంలోని ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించారని తెలిపారు.రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. డా.అంబేద్కర్ చూపించిన మార్గంలో మనమందరం ముందుకు వెళ్ళాలని అయన సూచించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లేపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం భారత రాజ్యాంగంలో స్తంభాలని కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటంనకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు కార్యదర్శి, కొప్పుల సాగర్,కోశాధికారి, పంతం నాగరాజు, వల్లేపోగునాగేశ్వరరావు, గ్రామ పెద్దలు,కొప్పుల వీరస్వామి, సత్ర పల్లి సారయ్య, కోప్పుల కళ్యాణ్, కొప్పుల గణేష్, వంకాయల జంపన్న, కొప్పుల సంపత్, ఇసంపల్లి సాంబశివరావు, కొప్పుల కన్నయ్య, ఇసంపల్లి అశోక్, కొప్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## గోమాత సకల దేవతలతో సమానం

- దాసపల్లి గ్రామ వాస్తవ్యులు యం.గాల్ రెడ్డి.విజయణెమ్మ దంపతులు గోశాలకు ఆర్థిక సహాయం అందజేశారు



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 26:** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ శ్రీక ృష? గోశాలలో ఆవరణలో ఉన్న గోశాలకు దాసపల్లికి చెందిన యం.గాల్ రెడ్డి విజయణెమ్మ దంపతులు గోవును దానం గోవు దానాకి 10000. రూపాయలు ఇవ్వడం మరియు రసీదు ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా గాల్ రెడ్డి విజయణెమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు....

# భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా పొలంపల్లి లో పూలమాలవేసి నివాళులు అర్పించిన పంచాయతీ కార్యదర్శి

**నవంబర్ 26 ( సీ కే న్యూస్)**

చేగుంట : చేగుంట మండలం పొలంపల్లీ గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి ఆత్మ. రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగానికి తుది ఆమోదం తెలిపింది, నాడు 'రాజ్యాంగ దినోత్సవం'గా పిలుస్తారు. అని అన్నారు,భారత రాజ్యాంగం కేవలం చట్టాల సముదాయం కాదు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను పొందుపరిచే పత్రం. అయితే, మన సమాజంలోని కొన్ని ప్రతికూల విషయాల చరిత్రను చూసిన తర్వాత, ఈ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందని అన్నారు,.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో, కుల వివక్ష, లింగ అసమానత, ఆర్థిక అసమానత మరియు అంటరానితనం యొక్క చీకటి కాలం ఉంది. ఈ ఇబ్బందులపై రాజ్యాంగం బలమైన వెలుగునిచ్చింది. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం భారతీయ సమాజానికి సమానమైన జీవన విధానాన్ని అందించింది.

కుల అసమానత మరియు అంటరానితనాన్ని తొలగించడానికి, రాజ్యాంగం 14, 15 మరియు 17 అధికరణలలో ప్రతి ఒక్కరికీ సమానత్వం మరియు అంటరానితనాన్ని పరిష్కరించే హక్కును ఇచ్చింది. ఆర్థిక అసమానతను తగ్గించడానికి ఇది దేశానికి విధాన



మార్గదర్శకాలను ఇచ్చింది, ఇది వెనుకబడిన ప్రజలకు రిజర్వేషన్లు, విద్య మరియు ఉపాధి అవకాశాలను అందించింది మరియు వారు తమను తాము అభివృద్ధి చేసుకునేందుకు వీలు కల్పించింది.అన్నారు,

షెడ్యూల్డ్ కులాలు-షెడ్యూల్డ్ తెగలు మరియు అణగారిన సామాజిక వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి రాజ్యాంగం కృషి చేసిందని మైనారిటీల హక్కులను పరిరక్షించడం వల్ల వారి సంస్కృతి, భాష, విద్యను కాపాడుకునే హక్కు వారికి కల్పించిందని అన్నారు,

భారత రాజ్యాంగంలోని బలం వల్లే నేడు మనం ఆచరణీయ ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తున్నాం. కాబట్టి మనమందరం రాజ్యాంగాన్ని గౌరవించాలి మరియు దాని ప్రాథమిక సూత్రాలను గౌరవించాలి. మన భారతదేశ ఉజ్వల భవిష్యత్తు ఈ సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు,

మన భారత రాజ్యాంగం: అందరికీ న్యాయం, అందరికీ సమానత్వం మరియు అందరికీ గౌరవం.ఇస్తుందన్నారు,ఈ కార్యక్రమం లో,కార్యదర్శి స్రవంతి,ఆంగన్ వాడీ టీచర్ కొండి మమత, ఆశవర్కార్ లక్మి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, సత్తయ్య,భారతి,నరసమ్మ, శామమ్మ,రాములు, తదితరులు పాల్గొన్నారు,

## గిరిజన విద్యార్థులు అంటే ఉన్నతాధికారులకు ఎందుకు అంత చిన్న చూపు




ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 26,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఈరోజు అశ్వాపురంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ... అశ్వాపురం మండలం స్థానిక గొందుగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా హాస్టల్లో కనీసం మెనూ అమలు చేసే పరిస్థితి లేకుండా మేము పెట్టిందే తినాలి లేకపోతే మీ ఇంటికి మీరు వెళ్లిపోండి అని విద్యార్థులను బెదిరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ భయాందోళన గురిచేస్తున్నా, హెచ్ఎం మరియు వార్డెన్ ల, మీద ఇంతవరకు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేదు గిరిజన విద్యార్థుల పై చిన్నచూపు చూస్తూ భయాందోళన గురి చేస్తున్న ఇంకా ఉన్నతాధికారులు పట్టనట్టే ఉన్నారని ఉన్న విద్యార్థులకు హాస్టల్లో ఉన్న విద్యార్థులకు అసలు సంబంధం లేదని జిసిసి నుండి వస్తున్న పప్పు ఉప్పు బియ్యాన్ని అన్నిటిని మాయం చేస్తూ పబ్బం కట్టుకుంటున్నారని వెంటనే ఐ టి డి ఓ పి ఓ, జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాల అశ్వాపురం మండలం ఒకసారి విసిట్ చేయాలని, అఖిల భారత విద్యార్థి సమైక్యగా డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గ కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు, రాజు, రాము, రాహుల్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా లో బొగ్గు గనుల భవిష్య నిధి పై త్రైపాక్షిక సమావేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,**

మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం సిఎం పిఎఫ్ కొత్తగూడెం వారి అధ్వర్యంలో ఎస్ ఓ టు జి ఎం శ్యామ్ సుందర్ అధ్యక్షతన ఏరియా సంబంధిత అధికారుల తో బొగ్గు గనుల భవిష్య నిధి పై త్రైపాక్షిక సమావేశం నిర్వహించబడినది.

ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం శ్యామ్ సుందర్ గ మాట్లాడుతూ సీ కేర్ పోర్టల్ ద్వారా పదవి విరమణ చెందిన ఉద్యోగుల సిఎంసిఎఫ్ మరియు పెన్షన్ ప్రక్రియను నిర్వర్తించాలని తెలియజేశారు. అలాగే వితంతువు పెన్షన్లు కూడా త్వరగా సెటిల్మెంట్ చేయాలని సంభంధిత సీఎం పిఎఫ్ అధికారులు సత్వరంగ పరిష్కరించాలని తగిన సూచనలు చేయాలని తెలియచేసారు. అలాగే కార్యక్రమంలో ప్రతి ఆర్థిక సంవత్సరపు సీఎం పిఎఫ్ ఆడిట్ షీట్ల నందు వడ్డీ రేట్లను పొందుపరచాలని కోరారు. సీ కేర్ పోర్టల్ నందు సీఎం పిఎఫ్ వివరాలను తక్షణమే సరిచేసి కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం ఉద్యోగులు పెట్టుకున్న లోన్లను వెనువెంటనే మంజూరు చేస్తూ ఉండాలని సిఎం పిఎఫ్ అధికారులకు సూచించటం జరిగిందని డిజిఎం (పర్సనల్) మరియు ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ తెలియచేసారు.

ఈ సంధరరేగా కొత్తగూడెం రీజియన్ సీఎం పిఎఫ్ రీజనల్ కమిషనర్ కనకమ్మ మాట్లాడుతూ... పదవి విరమణ చెందిన ఉద్యోగుల సీఎం పిఎఫ్ మరియు సీఎం పిఎఫ్ త్వరగా చెల్లించుటకు గాను కేంద్ర ప్రభుత్వం సి కేర్ పోర్టల్



ను ఏర్పాటు చేయదమైనది. ఈ ప్రక్రియ ద్వారా ఎలాంటి తప్పులు లేకుండా అన్నీ ద ృవ పత్రాలను ఆన్లైన్ ద్వారా సమర్పిచ వలసినదిగా కొరడమైనది అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల నుండి తప్పనిసరిగా సీఎం పిఎఫ్ రికవరీ చేయవలసి నదిగా కోరడమైనది. విడో పెన్షన్ క్లైమ్స్ అన్నిటికి సంభంధించి బ్యాంక్ ద్వారా సెటిల్మెంట్ చేయుటకు తగిన ఏర్పాట్లు చేయదమైనది అని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ , పి ఓ, కే పి యు జి వీరభద్రుడు , డిజిఎం (పర్సనల్) రమేశ్ , డిజిఎం ( ఎఫ్ అండ్ ఏ ) అనురాధ, డాక్టర్ శేషగిరి , డిజిఎం (కె సి హెచ్ పి) మదన్ నాయక్ , కె పి యు జి మేనేజర్ వెంకటేశ్వర్లు , డి జి ఎం స్టోర్స్ రామక ృష? , అవినాష్ , యూనియన్ నాయకులు రాంగోపాల్ ఏఐటీయూసీ, క ృష?ం రాజు ఐ ఎన్ టి యు సి , సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, ఓంకారి బాపు , ఇతర అధికారులు, జిఎం కార్యాలయ మినిస్ట్రియల్ స్టాఫ్ మరియు సిఎంపిఎఫ్ స్టాఫ్ సీతారాం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## బాధితులకు మొబైల్స్ అందజేసిన చేగుంట ఎస్సై




**నవంబర్ 26 ( సీ కే న్యూస్)** చేగుంట : చేగుంట మండల్ పోలీస్ సిబ్బంది సి ఇ ఐ ఆర్, పోర్టల్ ద్వారా మిస్సింగ్ అయిన 5 స్మార్ట్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించిన చేగుంట ఎస్సై జి చైతన్య కుమార్ రెడ్డి తేది 26-11-2024 మంగళ వారం నాడు అప్పగించారు ఇట్టి విషయంలో బాద్యతగా విధులు నిర్వహించినందుకు జి భాస్కర్, కానిస్టేబుల్ ను చేగుంట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి అభినందించారు,

## భద్రాచలం గ్రంథాలయం లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 26** భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు భద్రాచలం స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథ పాలకుడు ఎస్.కె జానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు బిర్రు సుధాకర్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ రూపొందనకు క ృషి చేసిన ఇతర గొప్ప నేతల త్యాగాల ను స్మరించుకోవడం ద్వారా దేశ ప్రగతిని ఉజ్వలం గా గౌరవించు దాము భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి పౌరుడికి తమ హక్కులు మరియు బాధ్యతలను గుర్తుచేస్తూ దేశ సమగ్రతను మరియు సౌభ్రాత ృత్వాన్ని మరింత బలో పేతం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జానీ, ప్రకాష్, సురేంద్ర, వాసవి, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ మిషన్ సునెహ్రా కళ్ సంస్థ చేతల మీదగా సామూహిక వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,** భద్రాచలం మండలంలో ఉన్నటువంటి జగదీష్ కాలనీ అంగన్వాడి సెంటర్లో సారపాక లో ఉన్నటువంటి ఐటిసి సంస్థ కు అనుసంధానంగా ఉన్నటువంటి మిషన్ సునెహ్రా కళ్ (ఐ జి డి) సంస్థ వారు గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి వారికి నూతన వస్త్రాలు అందించారు, అదేవిధంగా ఆరు నెలలు నిండి నటువంటి చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేసి చిన్న పిల్లలకు ఉగ్గు తినుటకు గిన్నె లు అందించారు. ఈ కార్యక్రమం ఇలా జరిపించి నటువంటి ఐటీసీ అనుసంధానం ఐ జి డి సంస్థకు గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు క ృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ సంస్థ వారు మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ప్రజలు ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ జి డి, ( ఎన్ జి ఓ) ఫీల్డ్ కోఆర్డినేటర్ స్వాతి, ప్రశాంతి, అంగన్వాడి సెంటర్ టీచర్ జ్యోతి అంగన్వాడి సూపర్వైజర్ సుశీల, ఏఎన్ఎం. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చాటిన చిన్నారులు.

- విద్యార్థులను ప్రశంసించిన ఎమ్మెల్యే డాక్టర్" తెల్లం వెంకటరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 26,** ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో ప్రకాశం స్టేడియం వేదికగా "డిస్ట్రిక్ లెవల్ స్పోర్ట్స్ మీట్- 2024" జరిగిన సందర్భంగా జిల్లాలోనే కోకో విభాగం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భద్రాచలం బీసీ వెల్ఫేర్ విద్యార్థిని విద్యార్థులను స్థానిక క్యాంపు కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు.

ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడియారంలో ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ ప్రతిజ్ఞ



**నవంబర్ 26 (సీకే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో భారతదేశ రాజ్యాంగం ఆమోదించిన రోజును పురస్కరించుకొని 'ప్రతిజ్ఞ' చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశానికి ముఖ్యమైనటువంటి రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించారని ఆ రాజ్యాంగం ద్వారానే భారత దేశంలో పరిపాలన కొనసాగుతుందని, అందులో విధులు హక్కులతో పాటు రిజర్వేషన్లు తదితర అంశాలకు సంబంధించినటువంటి అనేక అంశాలు పొందపరిచి ఉన్నాయని పేర్కొన్నారు. అందుకు చాలామంది కృషి చేశారని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సినటువంటి అవసరం ప్రతి పౌరుడు మీద ఉందని, అందరూ సమానత్వంతో, సౌభ్రాతృత్వంతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ప్రియదర్శిని, సంతోషిమాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా

- పూలదండవేసి నివాళులు అర్పించిన పంచాయతీ కార్యదర్శి రాధా



**నవంబర్ 26 ( సీ కే న్యూస్), చేగుంట :** చేగుంటమండలం చందాయి పేట్ గ్రామం లో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి ఆత్మ. రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగానికి తుది ఆమోదం తెలిపింది, ఈ రోజును 'రాజ్యాంగ దినోత్సవం'గా పిలుస్తారు. అని అన్నారు,భారత రాజ్యాంగం కేవలం చట్టాల సముదాయం కాదు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను పొందుపరిచే పత్రం. అయితే, మన సమాజంలోని కొన్ని ప్రతికూల విషయాల చరిత్రను చూసిన తర్వాత, ఈ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందని అన్నారు,.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో, కుల వివక్ష, లింగ అసమానత, ఆర్థిక అసమానత మరియు అంటరానితనం యొక్క చీకటి కాలం ఉంది. ఈ ఇబ్బందులపై రాజ్యాంగం బలమైన వెలుగునిచ్చింది. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం భారతీయ సమాజానికి సమానమైన జీవన విధానాన్ని అందించింది.

కుల అసమానత మరియు అంటరానితనాన్ని తొలగించడానికి, రాజ్యాంగం 14, 15 మరియు 17 అధికరణలలో ప్రతి ఒక్కరికీ సమానత్వం మరియు అంటరానితనాన్ని పరిష్కరించే హక్కును ఇచ్చింది. ఆర్థిక అసమానతను తగ్గించడానికి ఇది దేశానికి విధాన మార్గదర్శకాలను ఇచ్చింది, ఇది వెనుకబడిన ప్రజలకు రిజర్వేషన్లు, విద్య మరియు ఉపాధి అవకాశాలను అందించింది మరియు వారు తమను తాము అభివృద్ధి చేసుకునేందుకు వీలు కల్పించింది.అన్నారు,

షెడ్యూల్డ్ కులాలు-షెడ్యూల్డ్ తెగలు మరియు అణగారిన సామాజిక వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి రాజ్యాంగం కృషి చేసిందని మైనారిటీల హక్కులను పరిరక్షించడం వల్ల వారి సంస్కృతి, భాష, విద్యను కాపాడుకునే హక్కు వారికి కల్పించిందని అన్నారు,

భారత రాజ్యాంగంలోని బలం వల్లే నేడు మనం ఆచరణీయ ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తున్నాం. కాబట్టి మనమందరం రాజ్యాంగాన్ని గౌరవించాలి మరియు దాని ప్రాథమిక సూత్రాలను గౌరవించాలి. మన భారతదేశ ఉజ్వల భవిష్యత్తు ఈ సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు,

మన భారత రాజ్యాంగం: అందరికీ న్యాయం, అందరికీ సమానత్వం మరియు అందరికీ గౌరవం.ఇస్తుందన్నారు,ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, సి ఏ, స్వామి,గ్రామ యూవకులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

- కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు
- పెరుగుతున్న ధరలు నిరుద్యోగ సమస్య నిర్మూలించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్



**సి కే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 26,** ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్‌చేశారు. మంగళవారం సిపిఎం పినపాక మండల మహాసభ ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముందుగా సిపిఎం పతకాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. నేడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉందని ఉందని ఈ సంక్షోభం వలన విపరీతంగా ధరల పెరుగుతున్నాయన్నారు. యువతకు ఉద్యోగాలు రావడంలేదని మరోవైపు ఉన్న కంపెనీలు మూతపడుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికి పెట్టుబడిదారులు ప్రజలపై భారాల మోపుతున్నారన్నారు. నేడు దేశంలో విపరీతంగా నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని కేంద్ర బిజెపి ప్రభుత్వం సంపన్నుల మీద పన్నులు వేసి సామాన్యులకు రాయితీలు కల్పించాల్సింది పోయి పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తున్నారని, సామాన్యులపై భారాలు మోపుతున్నారని తీవ్రస్థాయిలో బిజెపి ప్రభుత్వం పై మండిపడ్డారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మడం చేస్తున్నారన్నారు . ఈ ప్రాంతంలో రైతాంగం పరిశ్రమలు వస్తే ఉపాధి కలుగుతుందని భవిష్యత్తు బాగుంటుందని భూములను ప్రభుత్వానికి ఇచ్చారని దీంతో ప్రభుత్వం బీటీపీఎస్ ల వంటి పరిశ్రమలు నిర్మించిన, ఈ పరిశ్రమలు ప్రజలకు ఉపాధి కల్పించకపోగా వ్యాపారాలకు లాభాల పంటగా మారిందన్నారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఎక్కడ అమలు కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు.కావున ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభ వేదికగా కావాలన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో ఉందని, భవిష్యత్తు ఎర్రజెండాదేనని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోందని, ప్రజలలో తిరుగుబాటు పెరుగుతోందన్నారు, ప్రపంచంలో అనేక దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా మారుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపికి పూర్తిస్థాయిలో మెజార్టీ రాలేదని, 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పిన దానిని ప్రజలు తిరస్కరించారన్నారు. 303 సీట్లకు గానూ 250 సీట్లకి పరిమితం చేసి ఇతరుల మీద ఆధారపడి ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో సమస్యలపై పోరాటం కొనసాగించాలన్నారు.

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా కార్యకర్తలు ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుత సీజన్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని,కేవలం సన్నరకం ధాన్యానికి రూ.500 అదనపు బోనస్ చెల్లించి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని అన్ని రకాల ధాన్యం గింజలకు బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి గ్రామ పంచాయతీ కార్యదర్శి



**నవంబర్ 26 ( సీ కే న్యూస్) ,చేగుంట :** చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ప్రభుత్వము ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధా పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా ప్రభుత్వము ఐదు నెలల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నదని అందులో భాగంగా పశువుల షెడ్లు, కోళ్ల ఫారం షెడ్లు, నీటి తొట్లు (అజోల్ల), వర్మి కంపోస్టు, నాడెప్ కంపోస్ట్, ఇంకుడు గుంతల నిర్మాణం, అంగన్వాడి భవన నిర్మాణము, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, చెక్ డ్యాముల నిర్మాణం, మెటల్ రోడ్డు నిర్మాణము, ఫారం ఫండ్స్, వర్షపు నిల్వ నీటి తొట్లు, వంటి పనులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు అర్హులైన రైతులు మరియు ప్రజలు ఉపాధి పనులను సద్వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎరుకల రాజు కు మంజూరైన ఇంకుడు గుంత పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రెటరీ, ఎండి ముజ్జమిల్, గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, బుడ

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల మూడు సంవత్సరాల సి ఎం పి ఎఫ్ జమ వివరాల పాస్ బుక్కులు అందజేయండి

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పిఎఫ్ కమిషనర్ కనకమ్మకి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు



**సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 26,** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల మూడు సంవత్సరాల సి ఎం పి ఎఫ్ జమ వివరాల పాస్ బుక్కులు అందజేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మంగళవారం నాడు మణుగూరు జిఎం కార్యాలయానికి త్రైపాక్షిక సమావేశానికి విచ్చేసిన కొత్తగూడెం రీజియన్ పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఎం. కనకమ్మకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో అనగా మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు సివిల్, పర్చేజ్, పార్కులు, గెస్ట్ హౌస్ లు, స్టోర్స్ , ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులకు ఈ సంవత్సరం మార్చి వరకు జమ వివరాలతో కూడిన సీఎంపిఎఫ్ పాస్ బుక్కులు అందజేయటంలో జాప్యం తీవ్ర జరిగిందని ఇప్పటికైనా ఈ సమస్యపై పి ఎఫ్ అధికారులు దృష్టి పెట్టి సింగరేణి యాజమాన్యంతో సమన్వయం చేసుకొని మూడు సంవత్సరాల వివరాలుతో కూడిన పిఎఫ్ పాస్ బుక్స్ అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే చనిపోయిన లేదా అనారోగ్యంతో పని మానివేసిన కాంటాక్ట్ కార్మికులకు సంబంధించిన పిఎఫ్ వాపస్ (రిటర్న్ )సొమ్ము త్వరగా అందజేయాలని. ఇటీవల కొత్తగా పనులలో చేరిన కాంటాక్ట్ కార్మికులందరికీ పిఎఫ్ నెంబర్స్ ఇవ్వాలని. సింగరేణి నర్సరీలు, పికె ఓసి వాషింగ్ ప్లాంట్ సిల్ట్ లిఫ్టింగ్ కాంట్రాక్ట్ వర్కర్లకు కూడా సి ఎం పి ఎఫ్ వర్తింప చేయాలని .పెండింగ్ లో ఉన్న కాంటాక్ట్ కార్మికుల పెన్షన్ సమస్యలు కూడా పరిష్కరించాలని ప్రైవేటు కన్వీనేన్స్ వాహన డ్రైవర్లకు సీఎం పిఎఫ్ కచ్చితంగా అమలు చేయాలని, అర్హులకు రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు గుమ్మడి అమృతరావు, బండి జగదీష్, షేక్ ఖాదర్, ఇరపా లక్ష్మి, అలవాల నరసమ్మ, అలుగు స్వరూప, పిరినాకి అనంత, సంద రాధా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో వ్యవసాయం సంక్షోభం

**నవంబర్ 26 ( సీ కే న్యూస్) చేగుంట :**బీహార్ వాళ్లు:- ఇటుక బట్టి నుండి వరినాట్లు, పత్తి ఏరే దాకా అన్ని రకాల కూలి పనులు చేస్తున్నారు.

ఒరిస్సా వాళ్లు:-అన్ని రకాల వంటకాల తయారీదారులు గా చేస్తున్నారు.

రాజస్థాన్ వాళ్లు:-టీ స్టాల్ మరియు హోటల్, సానిటరీ షాప్‌ల నిర్వహణ చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ వాళ్లు:-టైల్స్ వేసే పని నుండి పెయింటింగ్, అన్ని రకాల ఇంటి లోపలి అలంకరణలుచేస్తున్నారు .

కేరళ వాళ్లు:-ఇంగ్లీష్ బోధించు టీచర్లు గా పని చేస్తున్నారు.

ఆంధ్రా వాళ్లు:-భవన నిర్మాణ కూలీలు గా పని చేస్తున్నారు.

ఇలా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు,

కానీ (తెలంగాణ) వాళ్లు మాత్రం మందు,మాంసం ఎవడు పంచుతాడు ఎవడు ఎక్కువ డబ్బులు ఇస్తాడు అంటూ పూటకో జెండా చేతిలో పట్టుకుని తెలిసిన పని, ని, చేతిలో ఉన్న వృత్తినీ వదిలేసి సమయాన్ని వృధా చేస్తూ ఉచితాలకు, వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

రాబోయే కాలంలో తెలంగాణ (ఆదాయం లో) సంపద లో గణనీయ భాగం ఇతర రాష్ట్ర ప్రజలు తీసుకు పోతే మన వాళ్ళు దివాలా స్థితికి వస్తారు. వారు పని చేసే అలవాటు అగ్రికల్చర్ కూడా మర్చి పోతారు. ఆ తరువాతు పని చేస్తామన్నా ఎవరూ పని ఇవ్వని పరిస్థితి వస్తుంది. ఇది రాబోయే కాలంలో తెలంగాణ లో పని చేసే వారిని (లేబర్ ని) సంక్షోభ స్థితికి నెట్టి వేస్తుంది.

ఆర్థిక, సమాజిక వేత్తలు ఈ విషయం లో మరింత వివరణ ఇవ్వగలరు.

## ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లేపోగు వెంకటేశ్వర్లు



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 26,** భారత రాజ్యాంగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, రాజ్యాంగం, అంబేద్కర్ ఆలోచనలు, భావనల ప్రాముఖ్యతను వ్యాప్తి చేసే లక్ష్యంతో ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లేపోగు వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం ఈ. బయ్యారం ప్రధాన రహదారిపై గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ నిర్వహించుకునే 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదన్నారు. భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అని కొనియాడారు. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి 40 వేలు విరాళం

- ఆలయంలో "మైక్ సెట్" కొరకు 40 వేలు అందజేత
- విరాళం అందించిన కౌన్సిలర్ పసుపుల కృష్ణ, పసుపుల రాము



**నవంబర్ 26 సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ పరిధిలోని ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మరియు ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు 4 వ వార్డు కౌన్సిలర్ పసుపుల కృష్ణ మరియు వారి సోదరులు పసుపుల రాము ఆలయానికి శాశ్వత చందా రూపకంగా ఆలయ కమిటీకి వరిదేల ఆంజనేయ స్వామి గుడికి శాశ్వతంగా ఉండే విధంగా మైక్ సెట్ కొరకై మంగళవారం 40 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం వారికి వారి కుటుంబ సభ్యులు అందరికీ వరి దేల ఆంజనేయ స్వామి వారి దీవెనలు స్వామి వారి కటాక్షం ఎల్లప్పుడూ వారిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు దీవించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పసుపుల రాము వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,**రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వేడుకలు కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న కేక్ కట్ చేసి ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో కాంగ్రెస్ గెలుపు కోసం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడిగా ప్రసాద్ రెడ్డి చేసిన కృషి అందరికి తెలిసిందేనని, అన్న రాముడి కోసం లక్ష్మణుడు ఎన్ని పనులు చేసాడో తెలియదు కానీ ప్రస్తుతం అన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట కోసం ప్రసాద్ రెడ్డి చేసిన, నిర్వహిస్తున్న గురుతర భాద్యతలు జిల్లా వాసులకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కౌన్సిలర్ లు తలుగు అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీను, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ రావు, క్లాసిక్ రమణ, రాము, హైమావతి, శాంతి, మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ గౌస్, జానీభాయ్, రామకృష్ణ, జోషి, రియాజ్, వెంకటేష్, అక్బర్, సత్యనారాయణ రెడ్డి, మతిన్, పవన్, రామ్మూర్తి, శ్రీను, సాయి, హరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో 'రాజ్యాంగ దినోత్సవం .



**సి కె న్యూస్ నవంబర్ 26 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**పాఠశాల సోషల్ సైన్సెస్ క్లబ్ ఆధ్వర్యంలో ,రామకృష్ణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సమన్వయకర్తగా వివిధ కృత్యాలు విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో పాఠశాల ఇన్చార్జి ప్రదోపాధ్యాయులు ,ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగ చారిత్రాత్మక పత్రం మన దేశ పౌరులందరికీ న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ నిర్దేశించే మన ప్రజాస్వామ్య దేశానికి పునాదిగా ఉన్నది రేపటి పౌరులుగా విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యతను జీవితంలో అనుప్రయుక్తం చేసుకునేలా సమాజ స్థాపనలో రాజ్యాంగం మనకు ఇచ్చిన ఫలాలను శక్తివంతంగా అందుకొని మెరుగైన జీవనం కోసం కృషి చేయాలని అన్నారు రాజ్యాంగం ప్రాముఖ్యత, పౌరుల హక్కులు ,బాధ్యతలు , తదితర అంశాలపై వ్యాసరచన, వకృత్వ%శీ%, క్విజ్ పోటీలు నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజా కిరణ్, బైప్రసన్న పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,**తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం నాగారం కాలనీ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో కొత్వాల మాట్లాడుతూ మహిళా శక్తి ఉపాధి భరోసా కింద ఉపాధి హామీ పథకం నుండి కోళ్ల పెంపకం షెడ్లు, గేదెల షెడ్లు, అజోల్ల గడ్డి పెంపకం, పండ్ల మొక్కల పెంపకం, వంటి పథకాలు మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాలలి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి. చంద్రమౌళి డి ఎల్ పి ఓ రమణారావు, ఎంపీడీవో(ఎఫ్ ఎ సి ) మరియు ఎంపీవో బొగ్గ నారాయణ, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఏ.పీ.వో పోరండ్ల రంగా, ఏ.పి.ఎం రాంబాబు, ఈసీ పుల్లయ్య, కార్యదర్శులు సాయిరాం, శ్రీహరి ఉపాధి హామీ సిబ్బంది లక్ష్మి, శంకర్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, సేవియా, మురళి , తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం ఒక జాతీయ పండుగ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,**రాజ్యాంగం 75 సంవత్సరాల క్రితం నవంబర్ 26న ఆమోదింప బడిందని రాజ్యాంగ దినోత్సవం మనకు కేవలం ఒక పండుగ కాదని దేశంలోని ప్రతి పౌరుడు, హక్కులు, విధుల పట్ల అవగాహన కలిగి ఉండే రోజు అని జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. నేషనల్ లాడే, రాజ్యాంగ దినోత్సవం సంవిధాన్ దివాస్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ముఖ్యఅతిథిగా మంగళవారం పాల్గొని రాజ్యాంగ పీఠికను అందరిచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ప్రసంగిస్తూ రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాల కు, సామాజిక న్యాయానికి, సమాజం సమానత్వానికి, స్వేచ్ఛకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బారాసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విస్తృతమైన రాజ్యాంగం దానిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ రచన కమిటీ తయారు చేసిందని మన దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థను అందించడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు..ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదుల కు రాజ్యాంగంపై వకృత పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, కే సాయిశ్రీ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు సాదిక్ పాషా ఎస్ ప్రవీణ్ కుమార్ ధూళిపాళ్ల రవికుమార్, పిపీలు పివిడి లక్ష్మి,విశ్వశాంతి, లావణ్య,వెలగల నాగిరెడ్డి, సీనియర్ జూనియర్ పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాల బారి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.




- డీ. జియం ఘన్ శ్యామ్ సోలంకి.
- మొబైల్ బ్యాంకింగ్ లావాదేవీలు పట్ల జాగ్రత్త వహించండి: డి.జీయం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 26,**కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీసు పి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమము లో ముఖ్య అతిథిగా డీ. జియం ఘన్ శ్యామ్ సోలంకి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు సైబర్ క్రైమ్ నేరాల రోజు రోజు కీ పెరిగిపోతున్నాయి వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఈ రోజుల్లో ప్రజలు సైబర్ నేరగాళ్లు ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు కస్టమ్స్ వద్ద పార్శిల్ చిక్కుంది,మి పేరు మీద క్రెడిట్ కార్డు జారీ చేయబడింది, పొరపాటున డబ్బు బదిలీ చేయబడింది, కేవైసీ గడువు ముగిసింది, కుటుంబ సభ్యున్ని అరెష్ట్ చేశారు,డిజిటల్ అరెస్టు చేయడం,స్టాక్స్ ట్రేడింగ్ చేయడం ద్వారా ధనవంతులు అవ్వండి,సులభమైన పనులు నుండి పెద్ద మొత్తంలో సంపాదించండి అని పలు పలు విధాలుగా మీకు ఫోన్ చెసి మి దగ్గర డబ్బులు కజేస్తున్నారు కావున స్టేట్ బ్యాంక్ కస్టమర్స్ జాగ్రత్త గా ఉండండి,మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏదైనా చర్య తీసుకునే ముందు వివరాలు పరిశీలించండి, అనుమానాస్పద లింకుల్ని క్లిక్ చేయకండి, తెలియని షేరింగ్ యాప్స్ నీ డౌన్ లోడ్ చేయకండి, ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే తక్షణం 1930 లేదా %ఎఎఝతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ% కి తక్షణం పిర్యాదు చేస్తే మి యొక్క డబ్బు 100% రికవరి అయ్యే అవకాశం ఉంది ,బ్యాంక్ కి సంబంధించి వివరాలకు 18001234 నంబర్ కి ఫోన్ చేయండి,బ్యాంక్ కి వెళ్లి లేదా విడియో కేవైసీ ద్వారా కేవైసీ నీ అప్డేట్ చేయండి, మి సిస్ ,అకౌంట్ నంబర్, కార్డు నంబర్, సివివి,ఓటిపి ఎవరికి చెప్పకండి, బెదిరింపులకు మోసపోవద్దు,అత్యాశకు పోయి నష్టాలు తెచ్చుకోవద్దు,అధిక మొత్తంలో అదాయన్నిచ్చే స్కముల విషయంలో జాగ్రత్తలు వహించండినీ డి.జియం ఘన్ శ్యామ్ సోలంకి తెలిపారు

ఈ కార్యక్రమములో ఆర్.యం సత్యనారాయణ, సీయం అబ్దుల్ యజాజ్ ఖాన్,బ్యాంక్ మేనేజర్లు, సింధు భావన, రవి కుమార్,పవన్ కుమార్,ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, బ్యాంక్ సిబ్బంది,రిటర్డ్ కాస్టమర్ల్ పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో 75వ రాజ్యాంగ దినోత్సవం

**సీకే న్యూస్ నవంబర్ 26 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిది కమలాకర్**
:ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ,ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి, బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది అనంతరం ఇరువూరు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

భారత దేశానికి అత్యున్నతమైన నిర్ణయాత్మక రాజ్యాంగం,సూచనాత్మక రాజ్యాంగం వ్రాయబడటం చాలా గొప్పవిషయం,బ్రిటిష్ ఏలుబడిలో రాజ్యాంగం ఉండాలన్న స్పృహ రావడ0 అభినందించదగ్గ విషయం .బ్రిటీష్ కాలానికి ముందు ఉన్న పీశ్వాల కాలం లో అంటరాని కులాల పరిస్థితి అమానుషం గా ఉండేది. అంటరాని కులాలు మూతికి ముంత ముడ్డికి తాటాకు చేతిలో గంట తో ఉండేవి.ఎవరైనా అంటరాని వాడు ఎదురుతిరిగితే గుర్రాలతో తొక్కించిన చరిత్ర పీష్వాలది.తరువాత జరిగిన "ప్లాసీ" యుద్ధం ,భీమాకోరేగావ్ యుద్ధం తో పీశ్వాల పైన ,దళితులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు.ఈ అంటరాని కులం నుండి పుట్టిన ఒక ఆణిముత్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారు .భారత దేశ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఈ బృహత్తరమైన బాధ్యత బాబా సహేబ్ భుజస్కంధాలపై మోపింది .కృంగిపోని డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ ఈ అవకాశాన్ని విడిచిపెట్టలేదు.

అంటరాని కులాలకు
గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వని ఈ దేశం
పిడికెడు భూమి కూడా ఇవ్వని ఈ దేశం
అక్షరాలకు ముట్టును ఇచ్చిన ఈ దేశం
ముడ్డికి ముంత కట్టిన ఈ దేశం
అసలు మనిషిగా చూడని ఈ దేశం

అమానుషమైన కులాలను పుట్టించిన ఈ దేశం అదే కులం లో జన్మించిన ఒక వ్యక్తికి దేశం లో అత్యున్నతమైన రాజ్యాంగ రచన అవకాశం ఇచ్చింది.మనుస్మృతిని అనధికార రాజ్యాంగంగా అమలుపరుచుకుంటున్న ఈ దేశం లో భారతీయులకు మరో మనువు గా ఉండమని బాబాసాహెబ్ ని కోరింది .అవకాశం వచ్చిందే తడవు ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా రాజ్యాంగ రచనకు పూనుకున్న బాబాసాహెబ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ,దాసరి సదానందం బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ,కార్యదర్శి, పూల శీను బిజెపి మండల ఓ బీ సి మోర్చా బొడ్డు సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ,మాదిగ చిలుక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు , పోలుమారి బాబు, ఎం ఎస్ పి మండల నాయకులు, మండల నాయకులు ,చిలుక సది డప్ప కళాకారుల సంఘం మండల నాయకులు, పొడిచెట్టి ప్రతాప్, పోలుమారి పవన్, తదితరులు పాల్గొన్నారు.



## గోమాత సకల దేవతలతో సమానం

- శ్రీకృష్ణ గోశాల కు ఒక బొలోర వరిగడ్డి లోడ్ ఇవ్వడం జరిగింది
- దాత చౌదరి గూడెం మండలం గాలిగూడం గ్రామానికి చెందిన క్యాత్రమోని కిష్టయ్య తండ్రి సాయిన్న



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 26:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో గల గోశాలలోని గోవులకు కోసం ఒక బొలోర లోడ్ వరిగడ్డి దానం చేయడం జరిగింది. మరియు దానం చేసిన వారు గాలిగూడెం గ్రామానికి చెందిన క్యాత్రమోనిక్రిష?య్య తండ్రి సాయిన్న వరిగడ్డిని దానం చేసినారు గో సేవా మహా పుణ్యమని ప్రతి ఒక్కరూ గోవును పూజించాలని సూచించారు మరియు ప్రతి ఒక్కరూ గోవుల కోసం ఈలాటి సేవ కార్యక్రమం చేయాలని వారు కోరారు 6 వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ వారిని అభినందించారు.

## కొత్తగూడెం ఏరియాలో రాజ్యాంగ దినోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 26,**
భారత ప్రభుత్వ ఆదేశానుసారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ జిఎం కార్యలయం నందు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళీ రాజ్యాంగ ప్రవేశిక స్వరూపాన్ని చదివి వినిపించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ ఏటేటా నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 26.01.1950 అయినా రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది 26.11.1949 అని తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్" అనే నినాదంతో సంవత్సరం కాలం పాటు వివిద నిర్దేశిత కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ రాజ్యాంగ ఫలాలను భారత పౌరులందరూ స్వేచ్ఛగా పొందుతూతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ప్రతినిధి కే. సౌజన్య, ప్రతినిధ్య సంఘం ప్రతినిధులు ఎండి. గౌస్, సిహెచ్. సాగర్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డి.జి.ఎం. (ఐ.ఈ.డి) ఎన్. యోహాన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రమేష్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాస రావు, అన్ని శాఖల అధిపతులు, జిఎం కార్యాలయ సిబ్బంధి పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.



**భద్రాచలం ప్రతినిధి, నవంబర్ 26,** బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ దినోత్సవం యొక్క చరిత్రను, దాని యొక్క విశిష్టతను సమావేశానికి హాజరైనటువంటి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులకు వివరించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛను, సమానత్వాన్ని, సోదర భావాన్ని, న్యాయాన్ని సమానంగా అందరికీ అందేలా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన మేరకు రూపొందించ బడిందని, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని మరువలే మని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల నారాయణ, ఏవి రావు, న్యాయవాది అవులూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంవిధాన్ దివాస్

**నవంబర్ 26 (సి కె న్యూస్)**




**చేగుంట** : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో రాజ్యాంగంపై ఉపన్యాస పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చేగుంట మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక శాసనమని, దాన్ని ప్రజలందరూ గౌరవించాలని, రాజ్యాంగం ను రాజ్యాంగ సవరణ ద్వారా సవరించుకోవచ్చని , భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, దీనిని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, రాజ్యాంగ రచనలో 299 పాల్గొన్నారు అని, అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు చల్లా లక్ష్మణ్,సురేందర్, ,వెంకటేష్, మనోహర్ రావు, శ్రీవాణి, రమ, రమాదేవి, భవాని, సరస్వతి,ఉమా, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 26,**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారుల తో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి,జై వీర్ రెడ్డి



**మాడుగులపల్లి సీకే న్యూస్ నవంబర్ 26:**
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనం పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కన్నెకల్ గ్రామంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా 12 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నరసింహ, నిడమనూరు పిఎసిఎస్ డైరెక్టర్ చింతారెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మంగ యాదయ్య గౌడ్,మండల యూత్ అధ్యక్షులు గనీపల్లి మోహన్,భూపతి ఊషయ్య, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పెబ్బేరు నవంబర్26 (సి కే న్యూస్)**భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పెబ్బేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులందరూ ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ జయచంద్ర మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దశరథ్ నాయక్, తిరుపతి,క్రాంతి,రాఘవరెడ్డి,సుధా,మరియు విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవంబర్ 28న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -26:**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఖమ్మంలోని సర్వగ్రాం ఫైనాన్స్ కంపెనీ లో బ్రాంచ్ రిలేషన్షిప్ అధికారి (20) పోస్టులకు, సికింద్రాబాద్ లోని కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ ప్రైవేట్ కంపెనీలో హాస్పిటల్ బిల్లింగ్ (25) పోస్టులకు, జిడీఏ నర్సింగ్ అసిస్టెంట్ (10) పోస్టుల్లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 22 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 29 వయస్సు గల, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8247255859 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు....

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు
- జిల్లాలో పలు జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -26:**
జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు.
పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.
పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లుకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు.
పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు.
ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి......

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**తల్లిదండ్రుల ప్రోత్సహంతో చదువులో రాణించాను**
**పది మందికి మంచి చేయాలనే నా భార్య స్ఫూర్తితో ఐఏఎస్ సాధించాను**
**పోటీ ప్రపంచంలో ఎవరి తక్కువ కాకుండా విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఎదగాలి**
**విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -26:**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
మంగళవారం ఖమ్మం త్రీ టౌన్ గాంధీ చౌక్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ నందు రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విద్యార్థినులకు ఏక రూప దుస్తులను అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జీవితం చాలా చిన్నదని, సమయం త్వరగా గడిచిపోతుందని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని, దీనికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఉదాహరణ అని అన్నారు.
ఆలోచన చిన్నగా ఉంటే మనం ఇక్కడే నిలిచిపోతామని, పిల్లలు పెద్ద, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి రంగంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని అన్నారు.
తన భార్య కేరళ రాష్ట్రంలో చిన్న ప్రాంతం నుంచి వచ్చి ముందు అధ్యాపకులుగా పని చేసి ప్రస్తుతం ఇండియన్ ఫారిన్ సర్వీస్ గా పని చేస్తున్నారని, పది మందికి మంచి చేయాలనే ఆలోచనకు తన భార్య నుంచి తనకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు.
సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్ఫూర్తి నిర్దేశించుకోవాలని, సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చదువు కోకపోయినా బిడ్డలు చదువుకోవాలని కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు.
చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని నలుగురిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు
ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు,కె.పాపారావు, సాంబశివరావు, రవీంద్రనాథ్, హరి శ్రీనివాస్, సుధాకర్ రావు, ఇంటర్మీడియేట్ జిల్లా విద్యాధికారి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు అందాలి

- భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ.




**వేములపల్లి సీకే న్యూస్ నవంబర్ 26**
రాజ్యాంగబలాలు ప్రతి ఒక్కరికి దరిచేరినప్పుడే సమాజంలో సామాజిక న్యాయం సమకూరుతుందని భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ అన్నారు. మంగళవారం స్థానక వేములపల్లిలోని ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగం ఆమోదింపబడిన రోజు సందర్భంగా ప్రిన్సిపాల్ దీన సుజాత అధ్యక్షతన విద్యార్థులకు రాజ్యాంగం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 75 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ పేదరికం నిరుద్యోగం ఆదాయ అ సమానతలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉన్నాయని అన్నారు. సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచబడిన 51 ఏ హెచ్ లోని శాస్త్రీయ దృక్పథాన్ని పాలకులు ప్రజలు పాటించినప్పుడే మూడవ విశ్వాసాలు లేని ఆధునిక సమాజం వృద్ధి చెందుతుందని అన్నారు.పతనం తరం విద్యార్థుల చేత భారత రాజ్యాంగ పీఠికను చదివించారు కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ రాష్ట్ర నాయకులు జె. కొండల్ రెడ్డి, రామ కమలహాసన్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తాం..

- తెలంగాణ టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన...
- తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడు




**పెబ్బేరు నవంబర్26 (సి కే న్యూస్)**తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడు అన్నారు.మంగళవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని,రాష్ట్రంలోని యువత, విద్యావంతులను టీడీపీ ప్రోత్సహిస్తుందని చెప్పారు.టీడీపీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని,బీసీలకు రాజకీయంగా ఇతరత్రా అన్ని రంగాల్లో అవకాశాలను కల్పించిన ఏకైన పార్టీ తెలుగుదేశమే అన్నారు. బీసీలను కిందిస్థాయి నుంచి చట్టసభలకు పంపిన ఘనత ఎన్టీఆర్కే దక్కిందన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకొని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.పెబ్బేరు మండలంలో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని అన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు తీసుకున్న వారు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ.5లక్షల బీమా అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా బంధుమిత్రులకు సమాచారం అందించి వారికి సహాయపడగలరని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి విజయం సాధించాలని కోరారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు,సుబ్బయ్య గుప్తా,అలీమ్,రాజుశెట్టి,శ్రీహరి,తిరుమలేష్,అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు